# ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి

## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

## పి.ఎమ్.ఎఫ్.ఎమ్.ఇ పథకం కింద అర్హత లేని ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) కార్యకలాపాలు

క్రింది పేర్కొన్న ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) కార్యకలాపాలు పి.ఎమ్.ఎఫ్.ఎమ్.ఇ పథకం పథకం కింద మద్దతు పొందడానికి అర్హత లేదు.

- ఎర్ర బియ్యం (రెడ్ రైస్), జిగురు బియ్యం (స్టిక్కీ రైస్), నల్ల బియ్యం (బ్లాక్ రైస్) మినహా తృణధాన్యాల మిల్లింగ్. (ఏదైనా మినహాయింపు కోసం, రాష్ట్ర నోడల్ ఏజెన్సీలు భారత ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి)
- ప్రాసెస్ చేయని తృణధాన్యాల వ్యాపారం మరియు అమ్మకం.
- పీస్ రేట్ ఆధారంగా పిండి/మసాలా దినుసుల గ్రైండింగ్ మరియు వ్యాపారం
- ప్రాసెస్ చేయని లేదా లూజ్ పాలు (పాలు/పెరుగు అమ్మడం)
- పండ్లు మరియు కూరగాయల వ్యాపారం మరియు అమ్మకం
- ప్రాసెస్ చేయని చిన్నతరహా అటవీ ఉత్పత్తుల (మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్) వ్యాపారం మరియు అమ్మకం
- లూజ్/ప్రాసెస్ చేయని మసాలా దినుసుల అమ్మకం
- తేనెటీగల పెంపకం/ తేనెను లూజ్‌గా అమ్మడం
- నూనె వ్యాపారం, నూనెను లూజ్‌గా అమ్మడం మరియు నూనెను తిరిగి ప్యాకేజింగ్ చేయడం
- వేరుశెనగ, వక్క వ్యాపారం మరియు అమ్మకం (మినహాయింపు: ఎగుమతి రకానికి సంబంధించిన ఏదైనా ప్రతిపాదన సందర్భానుసారంగా సమీక్షించబడుతుంది. అటువంటి సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి.)
- పౌల్ట్రీ, పందుల పెంపకం, మేక, గొర్రె లేదా జంతువుల పెంపకంకు సంబందించి ఏదైనా ఇతర కార్యకలాపాలు
- తాజా చేపలు/ కోసిన మాంసం/కోడి మాంసం వ్యాపారం మరియు అమ్మకం.
- ఇప్పటికే తయారు చేయబడ్డ ఉత్పత్తుల రీప్యాకింగ్
- క్యాంటీన్, కిరాణా, హోటల్, టిఫిన్ సెంటర్, భోజన సౌకర్య సేవలు రెస్టారెంట్లు లేదా ఏదైనా ఇతర ఆహార సేవల సంస్థలు.